

వలంటీర్ల రాజీనామా
జిల్లాలో వలంటీర్ల రాజీనామా పర్వం కొనసాగుతోంది. పలువురు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నారు. - 8లో



వైఎస్సార్‌సీపీలో చేరిక
వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. వివిధ పార్టీల నాయకులు చేరుతున్నారు. - 8లో



అర్హతే ప్రామాణికం..
అర్హతే ప్రామాణికం, సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన కొనసాగిందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. - 8లో

న్యూస్‌రీల్

రేపటి నుంచి కోదండరాముడి వార్షిక బ్రహ్మోత్సవాలు



కోదండరామ స్వామి వారు (ఫైల్)

చంద్రగిరి: స్థానిక చంద్రగిరి శ్రీకోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుంచి 25వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 17న ఉదయం ధ్వజారోహణం, సాయంత్రం హనుమంత వాహన సేవ ఉంటుందని తెలిపారు. అలాగే ఏప్రిల్ 23న శ్రీసీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నట్టు వెల్లడించారు. రూ.750 చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చని తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు 81,057 మంది స్వామివారిని దర్శించుకోగా 27,913 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 3.80 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

జిల్లా ఓటర్లు 18,03,211

తిరుపతి అర్బన్: జిల్లాలో మొత్తం 18,03,211 మంది ఓటర్లు ఉన్నట్టు కలెక్టరేట్ అధికారులు పేర్కొన్నారు. ఇందులో పురుషులు 8,78,708, స్త్రీలు 9,24,321, ట్రాన్స్ జెండర్లు 182 మంది ఉన్నట్టు వెల్లడించారు. అందులో 36,162 మంది కొత్త ఓటర్లుకాగా మిగిలినవారంతా పాత ఓటర్లే. తాజాగా సోమవారం నాటికి మరో ఐదువేల మంది ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నట్టు పేర్కొన్నారు. వీరికి వారం పది రోజుల్లో కొత్త ఓటర్ కార్డు రానుంది. వీరంతా మే 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటుహక్కు వినియోగించుకోవచ్చు.

25న ఓటర్ల జాబితా సిద్ధం

తిరుపతి అర్బన్: ఓటర్ల జాబితాకు సంబంధించి ఈనెల 14వ తేదీ వరకు వచ్చిన ఫారం -6, ఫారం - 8లో చిరునామాల మార్పునకు సంబంధించిన క్లెయిములను ఈనెల 22వ తేదీ లోపు పరిష్కరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సోమవారం సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఆయన ఆర్వోలు, ఏఈఆర్‌వోలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 25 నాటికి ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితా సిద్ధం కావాల్సి ఉంటుందని చెప్పారు.

బంగారు తిరుచ్చిపై విహారం



చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి అనుబంధంగా వెలసిన శ్రీరామచంద్ర, అమ్మవారితో కలసి సోమవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామివారి జన్మనక్షత్రం పునర్వసు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరాముల వారు ఆయన బంటు హనుమంతులవారితో కలసి బంగారు తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఆలయ ఏఈఓ గోపీనాథ్, ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, అర్చకులు ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

పుత్తూరు డీవైఈఓగా ప్రభాకర్‌రాజు



పుత్తూరు: పుత్తూరు డీవైఈఓగా హెచ్.ప్రభాకర్‌రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణవనం ఎంఈఓగా పనిచేస్తున్న ఆయనకు డీవైఈఓగా ఎఫ్ఏసీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ సందర్భంగా ప్రభాకర్‌రాజుకు డివిజన్‌లోని ఎంఈఓలు, హెచ్ఎంలు అభినందలు తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రాళ్లు వేయించుకుంటే.. సింపతీ రాదు బాబూ!

- తిరుపతి ఉప ఎన్నికల్లోనూ రాళ్లు వేసినట్లు డ్రామా ఆడారు
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజం

సాక్షి, తిరుపతి: 'సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై సింపతీ ఎక్కడ పెరిగిపోతుందోనని టీడీపీలో ఆందోళన మొదలైంది. అందుకే ఇప్పుడు చంద్రబాబు తనమీద తానే రాళ్లు విసిరించుకుని సింపతీ పొందాలని చూస్తున్నారు'అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాళ్లు వేయించుకున్నంత మాత్రాన సింపతీ రాదని చంద్రబాబుకు చురకలు అంటించారు. తిరుపతిలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఉద్దేశించి చంద్రబాబు రాళ్లతో కొట్టాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు వద్ద మంచి పేరు కోసం టీడీపీ వారే సీఎం వైఎస్ జగన్‌పై రాళ్లు విసిరారని మండిపడ్డారు. ఒకే రాయి.. సీఎంకు తగిలి, పక్కనే ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్‌కి తగిలిందని గుర్తుచేశారు. ఆయన కూడా కంటికి చికిత్స తీసుకుంటున్నారన్నారు. ఇవేమీ చంద్రబాబు అండ్ కోకు కనిపించవా? అని ప్రశ్నించారు. అయినా కూడా తనపై రాళ్ల దాడి జరిగిందని చంద్రబాబు స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు వయసుకు తగినట్లు మాట్లాడడం లేదని మండిపడ్డారు. రాజకీయాల్లో హుందాగా వ్యవహరించాలి కానీ.. చంద్రబాబు హత్యా రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి ఘటనపై చంద్రబాబు, లోకేష్ నీచంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కూడా రాళ్లు వేసినట్టు చంద్రబాబు డ్రామా ఆడారని గుర్తుచేశారు. అలిపిరి ఘటన తర్వాత సింపతీతో ఎన్నికలు గెలుద్దాం అని ముందస్తుకు వెళ్లి ఓడిపోయారని గుర్తుచేశారు. సింపతీతో ప్రజలు ఓటు వేయరని, చంద్రబాబు ఇకనైనా గ్రహించాలని సూచించారు. సింపతీతో జనాలు ఓట్లేయరనే విషయం చంద్రబాబుకు అనుభవపూర్వకంగా తెలుసునంటూ చురకలంటించారు. తండ్రి నీచంగా మాట్లాడుతుంటే, తనయుడు లోకేష్ మరింత నీచంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సంక్షేమం అందిస్తూ అండగా ఉంటే.. ప్రజలు నేతలపై నమ్మకం ఉంచుతారని తెలిపారు. అందుకే సీఎం వైఎస్ జగన్‌పై జరిగిన దాడి ఘటనను ఇప్పుడు ప్రజలంతా ఖండిస్తున్నారని తెలిపారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తిపై దాడి జరిగితే కనీసం మర్యాదపూర్వకంగా పరామర్శకు రావాల్సింది పోయి.. నీచ రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు.

'మేలు చేయకపోయినా పర్వాలేదు.. కీడు మాత్రం చేయకూడదు' అన్న జ్ఞానం కూడా టీడీపీ, జనసేన కూటమికి లేదు. టీటీడీ ఉద్యోగుల పట్ల వారు చేస్తున్న కుట్రలు చూస్తుంటే బాధేస్తోంది. సమస్యలు పరిష్కరించాలని ప్రయత్నిస్తే వారికి కడుపుమంట కలిగింది. టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచడం నేరమా?' అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రశ్నించారు. తిరుపతి నగరంలోని 3, 5, 6, 7 డివిజన్లలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.



తిరుపతి కొర్లగుంట మెయిన్‌రోడ్డులో అశేష జనవాహిని మధ్య ఎమ్మెల్యే భూమన ఎన్నికల ప్రచారం

టీటీడీ ఉద్యోగులపై కుట్ర

వారికి ఇళ్ల స్థలాలు, పెంచిన వేతనాలు రానీయకుండా అడ్డు


- టీడీపీ, జనసేన ఆరోపణలకు భయపడే ప్రసక్తే లేదు
- 3, 5, 6, 7 డివిజన్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన

తిరుపతి మంగళం: టీటీడీ ఉద్యోగులపై కపట కూటమి కుట్రపన్నిందని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి నగరంలోని 3, 5, 6, 7 డివిజన్లలో సోమవారం కార్పొరేటర్లు తమ్ముడు గణేష్, పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, కేతం జానకి, కేతం జయచంద్రారెడ్డి, చిమట రమేష్ ఆధ్వర్యంలో ఆయన మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి అడుగడుగునా మహిళలు హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో టీటీడీ చైర్మన్‌గా రెండవ సారి అవకాశం కల్పించారన్నారు. దాంతో టీటీడీలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలు టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాలు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపును పరిష్కరించడం టీడీపీ, జనసేన కూటమికి ఇష్టంలేనట్లుందని మండిపడ్డారు. శ్రీవారి భక్తులకు సేవ చేసే భాగ్యం, టీటీడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే అవకాశం లభించినందుకు వారికి సేవ చేస్తున్నానే తప్ప తన స్వలాభం, స్వార్థం కోసం ఆలోచించలేదన్నారు. టీడీపీ, జనసేన కూటమి నాయకుడు ఓట్లు కోసం తన కుటుంబంపై అనేక ఆరోపణలు చేస్తున్నాడే తప్ప ప్రజలకు ఏమి చేస్తాడో చెప్పడం లేదని దుయ్యబట్టారు. తిరుపతి నగరంలో నిర్మించిన మాస్టర్‌ప్లాన్ రోడ్ల కోసం ఇచ్చిన భూములన్నీ వారికి తిరిగి ఇప్పిస్తాడంట, అంటే రోడ్లు నిర్మించడం ఆయనకు ఇష్టం లేదా, రోడ్లు పగులగొట్టి వారి భూములు వారికి ఇస్తారా? అని ప్రశ్నించారు. తిరుపతి అభివృద్ధిపైన టీడీపీ, జనసేన కూటమి ఎన్ని ఆరోపణలు చేసినా భయపడే ప్రసక్తే లేదన్నారు. రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని, తిరుపతిని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. అభివృద్ధిని ఆపే దమ్ము, ధైర్యం కూటమికి ఉందా..? అని సవాల్ విసిరారు. తన కుమారుడు భూమన అభినయ్ తిరుపతి నగర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, తిరుపతిలో చేసిన అభివృద్ధితో అభినయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కొండ మునిరెడ్డి, వెంకటరెడ్డి, కంకనాల రమేష్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, తిరుత్తణి శైలజ, కో-ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి, నాయకులు వెంకటేష్‌రాయల్, నాదమునిరెడ్డి, నారాయణరెడ్డి, బాలాజీ, శివప్రసాద్‌రాయల్, రాము, వెంకటేష్, సుధ, శ్రీనుయాదవ్, లోకి, విజయారాయల్, విజయలక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.



3వ డివిజన్‌లో కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష

పోటెత్తిన ప్రజాభిమానం



తిరుచానూరు సభలో ప్రసంగిస్తున్న చెవిరెడ్డి మోహిత్ (ఇన్‌సెట్) ఎన్నికల గుర్తు ఫ్యాన్‌ను చూపుతున్న మోహిత్

- మా కోసం.. మా ఊరికి.. మా మోహిత్
- అడుగడుగునా నీరాజనం
- తిరుచానూరులో ఆత్మీయ స్వాగతం

చంద్రగిరి(తిరుచానూరు): తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజాభిమానం వెల్లువెత్తింది. మా కోసం.. మా ఊరికి.. మా మోహిత్‌రెడ్డి విచ్చేసారంటూ హోరెత్తింది. సోమవారం తిరుచానూరు పంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అడుగడుగునా గజ మాలలు వేస్తూ.. పూల వర్షం కురిపిస్తూ ఆత్మీయతను చాటుకున్నారు.



తిరుచానూరు: ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎంపీటీసీ నరేష్‌రెడ్డి

అనంతరం మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని అనిపిస్తోందన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వలంటీర్ వ్యవస్థ ముందుకు వస్తే.. కుట్ర పూరితంగా ప్రతిపక్ష కూటమి ఫిర్యాదులతో ప్రజలను ఇబ్బందులకు గురుచేశారని ఆరోపించారు. నేడు వలంటీర్లు ప్రజలకు మంచి చేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. జూన్ 4 తర్వాత వలంటీర్ల పునఃనియామక ప్రక్రియపై తొలి సంతకం చేస్తానని ఇప్పటికే సీఎం జగనన్న స్పష్టం చేశారని గుర్తుచేశారు. ప్రతిపక్ష నాయకుడు హోదాకు చంద్రబాబు నాయుడు అనర్హుడని మండిపడ్డారు. కరోనా కష్ట కాలంలో కన్నెత్తి కూడని ప్రతిపక్ష నాయకుడు నేడు ఓటు అడిగే అర్హత లేదని విమర్శించారు. మన పార్టీ వైఎస్సార్‌సీపీ.. మన గుర్తు ఫ్యాన్ గుర్తు అంటూ ప్రజలకు తెలియజేశారు. మన ప్రాంత మరింత అభివృద్ధికి కృషి చేస్తానని.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ యశోద, శ్రీపరాశేశ్వర ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శంకర్, బుజ్జిరెడ్డి, మునీంద్ర, వాసు, లోకేష్ రెడ్డి, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మీ, తిరుచానూరు, యోగిమల్లవరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన

సార్వత్రిక ఎన్నికల్లో కీలకంగా ఈవీఎం, వీవీప్యాట్‌లు

- వీటిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న యంత్రాంగం
- అంధుల కోసం ప్రత్యేక గుర్తులు
- చెల్లని ఓట్లకు చెల్లు చీటీ

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్(ఈవీఎం)లపై అధికార యంత్రాంగం అవగాహన కల్పిస్తోంది. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తోంది. ఈవీఎంలు వచ్చిన తర్వాత ఎన్నికల్లో చెల్లని ఓట్లకు చెక్ పడింది. భారీ ఎత్తున కాగితం వినియోగమూ తగ్గింది. సమయం ఆదా అవుతోంది. జిల్లాలో తిరుపతి పార్లమెంట్ స్థానంతోపాటు ఏడు అసెంబ్లీ స్థానాలకు మే 13న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతోంది. అందులో భాగంగా ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) ద్వారా ఓటర్లు ఓటువేయడానికి వీలుగా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తోంది. మరోవైపు పోలింగ్ రోజున ఈవీఎంల వినియోగంపై ఇప్పటికే రిటర్నింగ్(పీవో), అసిస్టెంట్ రిటర్నింగ్(ఏపీవోలు)శిక్షణ ఇచ్చింది. ఈ మేరకు గ్రామాల్లోనూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది.

పేపర్ బ్యాలెట్ నుంచి ఈవీఎంల వరకు..

స్వతంత్ర భారతావనిలో ఎన్నికలను మొదటిగా పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహించేవారు. అభివృద్ధిలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఎన్నికల పారదర్శకత కోసం ఈవీఎంలను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో పోలింగ్ సమయం ఆదాతోపాటు ఓట్ల లెక్కింపు శరవేగంగా పూర్తిచేస్తున్నారు. ఈవీఎంల్లో 2006 కంటే ముందు ఎం1, ఆ తర్వాత ఎం2 ఈవీఎంలు ఉండేవి. ఆ తర్వాత వాటికి నాలుగు బ్యాలెటింగ్ యూనిట్లను అనుసంధానం చేశారు. దీంతో గరిష్టంగా 64 మంది(నోటాతో కలిపి) అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. 2006 తర్వాత ఎం3 ఈవీఎంలను తయారు చేయగా 24 బ్యాలెటింగ్ యూనిట్లను అనుసంధానం చేశారు. దీంతో గరిష్టంగా నోటాతో కలిపి 384 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ ఎన్నికలు నిర్వహించవచ్చు. వీటన్నింటికీ ఒకే కంట్రోల్ యూనిట్ అవసరమవుతుంది. 1982లో తొలిసారిగా కేరళలోని పరూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత 1982-83లో జరిగిన ఉప ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 10 నియోజకవర్గాల్లో ఈవీఎంలను ఏర్పాటు చేశారు. 1984 ఆగస్టులో ఈవీఎంలను వాడరాదంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. 1988 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 81ఏను ప్రజాప్రాతినిధ్య చట్టంలో చేర్చింది. ఈ సవరణ అనంతరం పరిశీలన తర్వాత ఈవీఎంలతో ఓటింగ్ ప్రక్రియకు సుప్రీంకోర్టు అనుమతులు ఇచ్చింది. 1990లో సాంకేతిక నిపుణుల కమిటీ ఈవీఎంల వాడకానికి సిఫార్సు చేసింది. 1998లో ఈవీఎంల వాడకానికి ప్రజామోదం లభించింది. ఈ క్రమంలో 1999-2004లో వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన శాసన సభ ఎన్నికల్లో ఈవీఎంల పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నారు. ఇదే క్రమంలో 2013లో నాగాలాండ్‌లోని నాక్సెన్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో వీవీప్యాట్‌లను(ఓటర్ వెరిఫయేబుల్ పేపర్ అడిట్ ట్రయల్) మొదటిసారిగా వినియోగించారు. 2013లో సుప్రీంకోర్టు దశలవారీగా వీవీప్యాట్లను వినియోగంలోకి తేవాలని ఆదేశించింది. ఆ మేరకు దేశవ్యాప్తంగా వీవీప్యాట్‌లు సైతం వాడుకలోకి వచ్చేశాయి.

అంధుల కోసం ప్రత్యేకం

బ్యాలెట్ యూనిట్‌లో అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపితో కూడిన గుర్తులు ఉంటాయి. ఓటు వేసే నీలి రంగు బటన్ పక్కన బ్రెయిలీ లిపితో సంఖ్య ఉంటుంది. చేతి వేళ్లతో తడిమితే స్పష్టంగా గుర్తుపట్టవచ్చు. తాను ఓటు వేయాలనుకున్న అభ్యర్థి వరుస సంఖ్య ఆధారంగా అంధులు సులభంగా ఓటు వేయవచ్చు.



కంట్రోల్ యూనిట్‌తోకూడిన బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్



యూనిట్ టైప్	పార్లమెంట్‌కు	అసెంబ్లీకి	మొత్తం
బ్యాలెట్ యూనిట్	3210	3248	6458
కంట్రోల్ యూనిట్	2575	2574	5149
వీవీప్యాట్‌లు	3129	3162	6291

పీవో వద్ద కంట్రోల్ యూనిట్

ఈవీఎంలో ముఖ్యంగా రెండు యూనిట్లు ఉంటాయి. ఒకటి కంట్రోల్ యూనిట్, రెండోది బ్యాలెట్ యూనిట్. ఈ రెండింటినీ ఐదు మీటర్ల కేబుల్ అనుసంధానం చేస్తుంది. పీఓ వద్ద కంట్రోల్ యూనిట్ ఉంటుంది. బ్యాలెట్ యూనిట్‌ను ఓటర్ ఓటు వేయడానికి వీలుగా నిర్దేశించిన ప్రదేశంలో ఉంచుతారు. కంట్రోల్ యూనిట్‌లోని బ్యాలెట్ బటన్ ద్వారా పీఓ అనుమతి తర్వాత ఓటరు బ్యాలెట్ యూనిట్‌లో ఓటు వేయడానికి వీలవుతుంది. ఈ క్రమంలో ఒక ఓటర్ ఒక ఓటు మాత్రమే వేయగలరు. ఓటు వేసిన వెంటనే కంట్రోల్ యూనిట్‌లోని బ్యాలెట్ బటన్ లాక్ అవుతుంది.

ఓటును చూపే వీవీప్యాట్

ఎన్నికల్లో ఈవీఎంలపై మరింత నమ్మకాన్ని పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు ఎన్నికల సంఘం వీవీప్యాట్‌లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 2017 తర్వాత అన్ని ఎన్నికల్లో వీటిని వాడుతున్నారు. ఓటరు తాను ఓటు వేసిన వ్యక్తికే పడిందా లేదా పరిశీలించుకోవడానికి అనుకూలంగా తయారుచేసిన యంత్రం వీవీప్యాట్. నీలి బటన్ నొక్కి ఓటు వేసిన తర్వాత పక్కనున్న వీవీప్యాట్‌లో ఒక చీటీ ముద్రించి కనిపిస్తోంది. ఈ చీటీలో ఓటరు వేసిన అభ్యర్థి క్రమసంఖ్య, పేరు, గుర్తు ఉంటాయి. ఈ చీటీ కేవలం ఏడు సెకన్లు మాత్రమే కనిపిస్తుంది. అనంతరం ఆ చీటీకట్ అయ్యి వీవీ ప్యాట్‌లోని పెట్టెలో పడిపోతుంది.

ప్రజాదరణ చూసి ఓర్వలేకే దాడి



నిరసన తెలుపుతున్న సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్, నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: సిద్ధం సభలు, బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే చంద్రబాబునాయుడు ఉసిగొల్పి అల్లరిమూకల చేత సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిపై రాళ్లదాడి చేయించారని సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తెలిపారు. ఆయన బుధవారం తలారివెట్టు గ్రామంలో సీఎంపై రాళ్లదాడికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి, కరపత్రాలను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకనే చంద్రబాబు ఇటువంటి నీచమైన ఘటనలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనరు అరణి విద్యానాథరెడ్డి, నాయకులు అరణిసుధాకర్‌రెడ్డి, మునిరెడ్డి, వేలూరురాకేష్, హరనాథ రెడ్డి, గోపాల్‌రెడ్డి, మణినాయుడు, గురునాథం, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్ పాల్, సర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీరాజు IAS
GROUP-II MAINS
New Batch & FREE DEMO
On 18th April, Thursday by 9AM

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.
మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.
సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.
సాక్షి డిస్కౌంట్
SAKSHI
99122 20586, 9951602971
Mail id: tptadvtsakshi@gmail.com

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

GOKULA KRISHNA GROUP OF INSTITUTIONS
SULLURPET, TIRUPATI, AP – 524121
(Affiliated to JNTUA, Ananthapuramu.)
Approved by AICTE & Accredited by NAAC · Approved by PCI

FACULTY REQUIRED

Position	Departments	Contact details
Professor Assoc. Professor Asst. Professor	CSE, ECE, ME, EEE, MBA, Humanities & Science.	Interested candidates can send their latest CV along with scanned copies of relevant documents to the mail gkcesp@rediffmail.com on or before 20/04/2024. Cell : 81799 74369
	Pharmaceutics, Pharmacology, Pharmacognosy & Pharm. Chemistry	Interested candidates can send their latest CV along with scanned copies of relevant documents to the mail gkcpsp@rediffmail.com onor before 20/04/2024. Cell : 99489 90116

Also Required a female Receptionist
Qualifications, Experience & Pay scales: As per AICTE / PCI / JNTUA norms.
For details contact: 81799 74369, 99489 90116
MANAGEMENT

HURRY UP - AVAIL OPPORTUNITY

MICROBIOLOGIST - QA
Qualification: B.Sc or M.Sc Microbiology with 1 or 2 Year Experience
CHEMIST - QA
Qualification: B.Sc Chemistry with 1 or 2 year Experience (Fresher can also Apply)
REFREGERATION MECHANIC
Qualification: ITI or DIP in Refregeration or A.C. Mechanic
FITTER / WELDER
Qualification: ITI With 2 Year Experience
1st CLASS BOILER ATTENDANT : With 2 Year Experience
DME - 2 Year Experience
Please send Resume within 7 Days to
Personnel.ctr1@jainfarmfresh.com
Contact No. 9490108896

SREE KALYANARAMA COMPANY
KALICHEDU (V), SYDAPURAM (M), SPSR Nellore (Dt), A.P.
Email : kcminesgudur@gmail.com
Phone: 97831 43908/79134 00431

APPOINTMENTS
Sree Kalyanarama Company operating quarries having Pegmatite (Mica, Quartz & Feldspar) deposits for over a century in the state of AP is inviting applications for the following full time posts to work with the organisation in its offices or quarries at Guduru / Kalichedu, SPSR Nellore District, AP:
1) Position Assistant Manager - Accounts
Qualification: CA Inter MCOM graduate having minimum experience of at-least 3 to 5 years in the accounting domain. Responsibility:To handle entire accounts (incl. finalisation of accounts), TDS & GST compliances, Filing of tax returns, other statutory filings, Preparation of MIS, etc.
2) Position Geologist
Qualification: MSc (Geology) or MSc (Applied Geology) or equivalent qualification from a recognised university and having minimum experience of at-least 5 years in the pegmatite deposits. Responsibility: Shall be designated as a Geologist of group of quarries and shall be entrusted to carry out exploration work along with quality assessments, sampling, preparation of geological plans, etc.
Remuneration : At par with the industry.
Salary will not be a constraint for deserving candidates.
InterestedCandidates mayapply in confidence within 10 days with full bio-data (soft copy) along with latest passport photograph and salary expectations to the aforesaid email id.
Place : Gudur, SPSR Nellore Dist., AP
Date : April 16, 2024
Managing Partner
Sree Kalyanarama Company

వేధింపులు తాళలేక మూకుమ్మడి రాజీనామా


పెళ్లకూరు : రాజీనామాకు సిద్ధంగా వలంటీర్లు


పెళ్లకూరు : ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు


ఏర్పేడు : ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తూ..

పెళ్లకూరు: టీడీపీ, జనసేన నాయకుల వేధింపులకు నిరసనగా మండలంలోని 13 సచివాలయాలకు చెందిన 216 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. వారు తమ రాజీనామా పత్రాలను ఇన్‌చార్జ్ ఎంపీడీవో అన్నపూర్ణరావుకు అందజేశారు. వారికి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సొంత వారే పట్టించుకోని సమయంలో వలంటీర్లు తమ ప్రాణాలకు తెగించి సేవలు అందించారని గుర్తు చేశారు. తక్కువ గౌరవ వేతనం ఇస్తున్నా అంకితభావంతో సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అయినా టీడీపీ, జనసేన నాయకులు వారిని కించపరుస్తూ మాట్లాడడం తగదన్నారు. రాజీనామా చేసిన వలంటీర్లకు అండగా ఉంటామన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున ప్రచారం చేసి ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. అనంతరం రాజీనామా చేసిన వలంటీర్లతో కలిసి సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పాలూరు మహేంద్ర రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, నాయకులు హరిబాబురెడ్డి, మోహన్, ప్రసాద్, వీరకుమార్, బాలసుబ్రమణ్యం, రమణారెడ్డి, కృష్ణయ్య, వినోద్‌కుమార్‌రెడ్డి, చంద్రయ్య, మునిరాజ, లింగమనాయుడు, చంద్రయ్య నాయుడు, కుమారస్వామి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు మండలంలో ముగ్గురు రాజీనామా

ఏర్పేడు: టీడీపీ, జనసేన నాయకులు చేస్తున్న వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని కొత్తవీరాపురం సచివాలయ పరిధిలోని ముగ్గురు వలంటీర్లు తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. సోమవారం కొత్తవీరాపురం గ్రామానికి చెందిన ప్రభాకర్, పద్మ, లత స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ గిడ్డయ్యను కలిసి అందజేశారు. టీడీపీ అండ్ కో వలంటీర్ల సేవలపై అనుచిత వ్యాఖ్యలకు మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు.


ఏర్పేడు : రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

గూడూరు పట్టణంలో 40 మంది రాజీమానా

గూడూరు రూరల్: పట్టణంలోని 40 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ డీఈ శ్రీనివాసమూర్తికి తమ రాజీనామా పత్రాలను అందించారు. అనంతరం కార్యాలయం ఎదుట వారు మాట్లాడుతూ చదువుకుని పేదలకు సేవ చేస్తున్న తమను చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు చులకనగా మాట్లాడుతూ హేళన చేయడం బాధకలిగించిందన్నారు. అందుకే తమ పదవులకు రాజీనామా చేసినట్టు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌ను కలిశారు. ఇక నుంచి జగన్న సైనికులగా పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. మేరిగతో పాటు, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చేవూరు విజమోహన్‌రెడ్డి వారిని అభినందించారు.


కోట : ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తూ..

> **ఎవ్వరి ప్రమేయం లేదు**
>
> 
>
> వలంటీర్ల రాజీనామాలో ఎవరి ఒత్తిడీ లేదు. మేమంతా స్వచ్ఛందంగా రాజీనామా చేశాం. భవిష్యత్‌లో జగనన్న కోసం జన సైనికుల్లా పని చేయడానికే రాజీనామా చేశాం. జగనన్న గెలుపునకు కృషి చేస్తాం.
>
> – రోజా, వలంటీర్, ఉప్పరపల్లి సచివాలయం, పాకాల మండలం

కోటలో 14 మంది రాజీనామా

కోట: మండలంలోని వెంకన్నపాళెంకు చెందిన 14 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు అందజేశారు.

రాపూరులో 22 మంది..

రాపూరు: మండలంలోని వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న 22 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నేతలు తమపై చేస్తున్న దుష్ప్రచారానికి నిరసనగా రాజీనామా చేసినట్టు తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. జగనన్నను మళ్లీ సీఎం చేసుకుంటామని ప్రతినబూనారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. ఇందులో భాగంగా మండలంలోని సూరావారిపల్లెకు చెందిన 47 టీడీపీ కుటుంబాలు, సుమారు 200 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు వయ్యాల కృష్ణారెడ్డి, రమేష్‌యాదవ్, సురేంద్రయాదవ్, నాగరాజురెడ్డి, మనోహర్‌రెడ్డి, వెంకటేశ్వర్లుయాదవ్, నాగభూషణం, సుబ్రహ్మణ్యంయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణానికి చెందిన 21వ వార్డు టీడీపీ సీనియర్‌నేత మెహబూబ్‌ఖాన్ కూడా వైఎస్సార్‌సీపలో చేరారు.


పార్టీలో చేరుతున్న సూరావారిపల్లె వాసులు


పార్టీలో చేరుతున్న టీడీపీ సీనియర్ నాయకులు

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు


టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి 6, 7 డివిజన్లకు చెందిన టీడీపీ నాయకుడు సుబ్రమణ్యంరాయల్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పీ.వేణుగోపాల్‌రాయల్‌తో పాటు వందల మంది నాయకులు, కార్యకర్తలు టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, 7వ డివిజన్ అధ్యక్షులు చిమట రమేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో టీడీపీ నాయకులు ఉదయ్‌రాయల్, సాయిరాయల్, మూర్తిరాయల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్, భాను, జ్ఞానశేఖర్, గల్లా సుధీర్‌రాయల్, గల్లారెడ్డి నరిసింహులు, గల్లా సుమంత్, ఈశ్వరి తదితరులు ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

HOME TUITIONS
■ Coaching for Inter CEC Supplymentary Exams all Subjects Contact Cell: 90002 31102, Tirupati.

MUSIC & DANCE
■రక్షిత్ మ్యూజిక్ స్కూల్‌లో Vocal, Violin, Key Board, Guitar, Dance, Acting & అన్నమయ్య కీర్తనలు నేర్పబడును. Comfort Times, Online Classes also. 9381287629.

Real Estate

FLAT FOR SALE
■Tirupati Near Vaikuntapuram Arch LC Residency 1st Floor, South Face 1055Sft,Fully Wood Work.✆954270 6554,7396478833.

PLOTS FOR SALE
■ తిరుపతి, అన్నమయ్య సర్కిల్ నుండి 6 K.Mలో CPR & విష్ణు ప్రియా విల్లాస్, ఆకార్డ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, శ్రీ చైతన్య కాలేజీస్ దాటగానే C.రామాపురం వద్ద 100 Feet మెయిన్ రోడ్డు, జైన్ టెంపుల్ ప్రక్కన, శ్రీ పద్మావతి లీలాకృష్ణ గార్డెన్స్ Phase 1 నందు, అపార్ట్‌మెంట్, విల్లాస్, ఇల్లు కట్టుకునే Tuda అప్రూవ్డ్ లేఅవుట్ వెనుక మా Phase 2 నూతన వెంచర్ త్వరలో ప్రారంభం. Plots రిజర్వేషన్స్ జరుగుచున్నవి.7386143336.

BUSINESS SERVICE

BUSINESS OFFER
■కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేకోవర్ అగ్రికల్చర్ ఏజెంట్ కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు. ✆ 89208 66865.

TOURS & TRAVELS
■తేది:15/05 గోవా టూర్ 7 రో. 9 వేలు, తేది: 25/05 కేరళ యాత్ర 7 రో. 9 వేలు, 2x2 లగ్జరి బస్సు, టీ, టిఫిన్, శాఖాహార భోజనం. సంకల టూర్స్, తిరుపతి.✆ 7730810126.

Wanted

■ప్రముఖ Govt(R) Co. 8 మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ:10th-డిగ్రీ, జీ:22,000– 30,000 ట్రైనింగ్ ఇవ్వబడును.✆ 8008830057.

■తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్ ఫార్మసీలో పనిచేయుటకు ఫార్మసిస్ట్ (Female) కావలెను. సంప్రదించండి సెల్: 9490046456, 9246999901.

■PSSకంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Q:10th,డిగ్రీ, PF,ESI రూం సౌకర్యం కలదు. తిరుపతి కాని‌పెంట్ల, విద్యానికేతన్ ఏరియాలో పనిచేయవలెను. 9000924220.

■ పంజాబి టాప్స్ కుట్టుటకు టైలర్స్ కావలెను. పీస్ రేట్ ప్రకారం రోజుకి 10 నుండి 15 టాప్స్ ఇవ్వబడును. (ఒక టాప్ కి రూ.150–180), తిరుపతి, 9182722085, 9885596713.

■ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500 rs.✆9502615217, 9059663584

■ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, వంట/ఇంటిపనికి, వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 20K. Ph: 8977639662/ 8977639663

■SLN Developers తిరుపతిలో మేనేజర్స్, GM,CRO గా పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం కల్గిన మంచి నైపుణ్యం కల వారికి ప్రాధాన్యత. జీతం: 50K to 1 Lac. ✆ 99638 42453, 90599 48497.

■Wanted Male Course incharges, Marketing Executives and Female Hostel wardens Qualification Any Degree, Salary: 10,000/- to 20,000/- and Male/Female Attenders. Salary upto 10,000/- Location: Tirupathi. Contact: 9248733375

■Wanted Mother Teachers for Pre-Primary, All Subjects Teachers for Primary, High School, IIt Staff, Vice Principlas, Hostel Incharges, Male & Female Wardens, Cooks and Workers for CBSE School, Rajampet. Free hostel facility provided for boarding staff. Send resumes to www.saanvilnternationalschool@gmail.com cont.6300513849, 6303531357 for any enquires.

■తిరుపతి జిల్లాలో కొత్తగా ప్రారంభించిన మా యాడ్ ఏజెన్సీ ఆఫీస్‌లో జాబ్ చేయుటకు 25 స్త్రీ/పు‌లు కావలెను. జీ:14వేలు+DA6వేలు+ఉచిత వసతి, Q: 10th-డిగ్రీ(P/F), సింధూప్రమోషన్, KK లేఅవుట్, TPT. Cell: 9908568508.

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9985193111,9573633520.

■కష్టపడే వారు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000 - 40,000, ఫ్రీ రూమ్+భోజనం, Hyd. Ph: 7993583999

గమనిక

CONTACT : 9440166091, 9951602970

వినూత్న ప్రచారం


నాయుడుపేటలో నవరత్నాల చీరలు, పార్టీ చిహ్నాలతో ఆకట్టుకున్న మహిళలు

నాయుడుపేట టౌన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సూచనల మేరకు సోమవారం ఆ పార్టీ నాయకులు వినూత్నంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. జువ్వలపాళెం రోడ్డు సమీపంలో ఉన్న ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి నివాసం వద్ద నుంచి వందలాది మంది ప్రచార ర్యాలీ చేపట్టారు. మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, టీఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత తంబిరెడ్డి మోహన్‌రెడ్డి, సురేష్ రెడ్డి తదితరుల సారథ్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. నవరత్న పథకాల చిహ్నాలు ఉన్న చీరలు ధరించి ఆకట్టుకున్నారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.


జువ్వలపాళెం రోడ్డు వద్ద ప్రచార ర్యాలీలో తంబిరెడ్డి సోదరులు

వ్యక్తి అనుమానాస్పద మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

గూడూరు రూరల్ : గూడూరు పట్టణం చర్చి వీధిలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసుల కథనం.. పట్టణంలోని చర్చి వీధిలో నూతనంగా నిర్మిస్తున్న ఓ భవంతి వద్ద మనుబోలు మండలం, కొండూరు సత్రంకు చెందిన మస్తానయ్య(65) నెల రోజులుగా వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి విధి నిర్వహణ నిమిత్తం వచ్చిన వ్యక్తి ఉదయం నిద్ర లేచి చూసే సరికే రక్తపు మడుగులో మృతిచెంది ఉన్నాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఒకటవ పట్టణ సీఐ పాపారావు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనుమానాస్పదంగా మృతిచెందినట్టు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ వైఎస్సార్‌సీపీలో చేరిక


ఉదయ్‌కుమార్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : గూడూరు మున్సిపల్ మాజీ చైర్మన్, టీడీపీ నేత కొట్టు ఉదయ్‌కుమార్ సోమవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గూడూరులోని సనత్ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో ఉదయ్‌కుమార్‌కు మేరిగ మురళీధర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ కౌన్సిల్‌లో ఆయన మూడు పర్యాయాలు కౌన్సిలర్‌గా, చైర్మన్‌గా, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీలో చేరికతో ఆ మూడు వార్డుల్లో మంచి పట్టు లభించినట్టయ్యింది. ఈ సందర్భంగా కొట్టు ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్షేత్ర స్థాయిలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతోగానో ఆకర్షించాయన్నారు. ఈ నేపథ్యంలోనే తాను ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని నిశ్చయించుకున్నట్టు స్పష్టం చేశారు. అనంతరం మేరిగ మురళీధర్ మాట్లాడుతూ జగనన్న మీద అభిమానంతో గూడూరులో అండగా ఉండేందుకు సోదరుడిలా ఉదయ్‌కుమార్ ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గూడూరు మున్సిపాలిటీ ప్రజలకు రెండు పూటలా తాగునీరు సరఫరా చేయాలనే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని, అలాగే గూడూరు ప్రజలకు అత్యంత అవసరమైన 9 అంశాలతో కరపత్రాలను విడుదల చేసి ప్రజల ముందుకు వెళనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని పలు వార్డులుకు చెందిన వలంటీర్‌లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేసి జగనన్నకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చేవూరు విజయమోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, నాశిన నాగులు, నారాయణరెడ్డి, వాయిగండ్ల నాగరాజు, రాఘవరెడ్డి, అల్తాఫ్, రఫీ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ యువత



సూళ్లూరుపేట : వైఎస్సార్ సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీకి చెందిన నేతలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. వేనాటి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం దొరవారిసత్రం మండలం తుంగమడుగుకు చెందిన సుమారు 50 మంది యువకులు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేస్తామని వారు తెలిపారు.


24వ వార్డులో మేముసైతం సిద్ధం అంటున్న చిన్నారి దిశ

అర్హతే ప్రామాణికం..సంక్షేమమే లక్ష్యం

శ్రీకాళహస్తి: అర్హతే ప్రామాణికంగా.. సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగనన్న పాలన సాగిందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ప్రజాశీర్వాద పాదయాత్రలో భాగంగా ఆయన పట్టణంలోని 20, 21, 22, 23, 24 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. మొదట తెలుగుగంగ గేటు నుంచి ప్రారంభించిన ఎన్నికల ప్రచారం దేవరమిట్ట, మంచినీళ్లగుంట, మసీదు, వెలంపాళెం సెంటర్, వినాయకుడు వీధి, ఎగువ కొండమిట్ట, తొండంలేని వినాయకుడు, కొండమిట్ట సెంటర్, ఆలయ మొదటి గేటు గుండా బయటకు వచ్చారు. ఆయా వార్డుల్లో ప్రజలు హారతులుపట్టి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ


నా ఓటు నీకే మనవడా!

చంద్రబాబు దగాకోరు రాజకీయాలకు ప్రతీక అన్నారు. పిల్లనిచ్చి, మంత్రిని చేసిన మామను వెన్నుపోటు పొడిచారని గుర్తుచేశారు. జగన్ మీద జరిగిన దాడిని తానే చేసుకున్నాడంటూ తనపై కూడా రాళ్లు పడ్డాయంటూ మాట్లాడే విధానం చూస్తుంటే ఇలాంటి రాజకీయ నాయకులు ఉన్నారా..? అనిపిస్తోందన్నారు. నాడు అలిపిరి ఘటన తర్వాత అప్పటి ప్రతిపక్ష నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి వచ్చి బాబును పరామర్శించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు, మిద్దెల హరి, లోకేష్‌యాదవ్, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, జయగోపాల్, మల్లికార్జునగౌడ్, నాని, శివకుమార్, జిలానీబాషా, బావాజీ గౌస్‌బాషా, సుమతి, ధనలక్ష్మి, పెరుమాల్, నాగేశ్వరరావు, కంచి గురవయ్య, బాలా, షఫీ, జబ్బార్, ప్రసాద్, చంద్ర, సిరాజ్‌బాషా, మున్నా చంద్రశేఖర్, గోరా, పఠాన్ ఫరీద్, హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.